ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 19
సంచిక : 126
పేజీలు : 4

శనివారం, జనవరి 24, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




## రోడ్డు విస్తరణకు

# సహకరించాలి..

### -మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు



**టీ మీడియా,జనవరి23,ఖమ్మం:**నగరంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. మంత్రి శుక్రవారం ఖమ్మం 53వ డివిజన్ లో 3 కోట్ల 98 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 33 మంది దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా నగరంలో రహదారుల విస్తరణ పనులు ప్రజలు ఒప్పుకుంటే చేపడతామని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా నాణ్యతతో నిర్మించాలని అన్నారు. నగరంలో ప్రజలు ప్లాస్టిక్ వాడటం తగ్గించాలని అన్నారు. మురికి కాల్వలో చెత్త వేయడం ద్వారా నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నగరం పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యాలు బాగుంటాయని, మన సంపద పెరుగుతుందని అన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో గాలి సరిగాలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆ పరిస్థితి మనకు రావద్దని మంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాకు అవసరమైన విద్య, వైద్యం, జాతీయ రహదారులు, నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని మంత్రి అన్నారు. నగరంలోని డివిజన్ లలో ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు నిర్మించడంతో పాటు వాటిని సరిగ్గా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దివ్యాంగుల సంక్షేమం కోసం అవసరమైన కార్యక్రమాలను జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఖమ్మం మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూలి 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు ఉదయం మంత్రివర్యులు ప్రారంభించారని, దీని వల్ల 7 డివిజన్ల వరకు ప్రజలకు వైద్య సేవలు అందుతాయని అన్నారు. మనం చేస్తున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రోడ్డు విస్తరణ, లింక్ రోడ్ల నిర్మాణ పనులపై మంత్రివర్యులు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గాంధీ చౌక్ వద్ద మరో హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని, దీనిని త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్ గా ఖమ్మం నగరం అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. 155 కోట్లతో మార్కెట్ యార్డు అభివృద్ధి చేస్తున్నామని, నగరంలో తీగల వంతెన, ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి అవసరమైన అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ మంత్రివర్యులు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అధికారులు విశేష కృషితో అభివృద్ధి పనులను ప్రణాళికా ప్రకారంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ విజేత, ఆర్డీఓ నరసింహా రావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసంకు ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**టీ మీడియా,జనవరి23,భద్రాద్రి కొత్తగూడెం:**ఫిబ్రవరి 18వ తేదీ నుండి ప్రారంభమయ్యే పవిత్ర రంజాన్ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని, జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధ్యక్షతన రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మసీదుల పరిసరాల్లో పారిశుధ్య

మిగతా 4లో

## ఇసుక బకాసురులు తెలివి

# అడ్డంకులు సృష్టించినా ఆగని దోపిడీ

**టీ మీడియా, జనవరి 23 ,భూర్గంపహాడ్** :మండలం సారపాక గోదావరి తీరంలో 'ఇసుక' అరాచకం ఊరిని ముంచేస్తున్న గజదొంగల దోపిడీ?ప్రకృతిని నమ్ముకున్న ప్రజలు ఒకవైపు.. ప్రకృతిని పిండి కోట్లు సంపాదించాలనే ఇసుక రాబందులు మరొకవైపు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక గోదావరి బ్రిడ్జి ప్రాంతంలో ఇప్పుడు యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. అధికారులు అడ్డంకులు సృష్టించినా, చట్టం కళ్ళు గప్పి కొత్త దారులు వేస్తూ గోదావరి తల్లి గొంతు కోస్తున్న అక్రమార్కుల తీరుపై స్థానిక ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు.?అధికారులు కంచె వేస్తే.. దొంగలు దారి తీశారు..!?గతంలో అక్రమ ఇసుక ట్రాక్టర్లు వెళ్లకుండా అధికారులు సారపాక బ్రిడ్జి ప్రాంతంలో సిమెంట్ స్తంభాలు నాటి, ట్రెంచ్?లు (గుంతలు) కొట్టిన విషయం మనందరికీ తెలిసిందే. కానీ, ఇసుక దొంగల తెగింపు ముందు ఆ అడ్డంకులు ఏపాటివి.? నేషనల్ హైవే స్థలాన్ని ఆక్రమించి, పబ్లిక్?గా "కాటాలు" ఏర్పాటు చేసి, వ్యాపార ముసుగులో చీకటి ధందాను నడిపిస్తున్నారు. సుందరయ్య నగర్ మీదుగా తాళ్లగూమ్మూరు వైపు ఎవరూ ఊహించని విధంగా గోదావరి ఒడ్డును "ప్రొక్లైన్లతో" నిర్దాక్షిణ్యంగా నరికేసి, రాత్రికి రాత్రే కొత్త దారిని నిర్మించుకున్నారు. ఇది కేవలం దొంగ దారి కాదు.. రేపు వచ్చే గోదావరి వరదలకు గ్రామాన్ని ముంచేసే "మృత్యు ద్వారంరోజుకు 2 లక్షల టార్గెట్.. ఊరు సర్వనాశనం.!సహజ సిద్ధంగా ఉన్న గోదావరి గట్టును నరికేయడం వల్ల వర్షాకాలంలో వరద నీరు నేరుగా గ్రామంలోకి చొచ్చుకువచ్చే



ప్రమాదం ఉంది. ప్రతి సంవత్సరం వరదలతో అల్లాడిపోయే పేద, మధ్యతరగతి ప్రజల ప్రాణాలను ఫణంగా పెట్టి, ఒక వ్యక్తి తన స్వార్థం కోసం రోజుకు 2 లక్షల రూపాయల టార్గెట్?తో ఈ అక్రమ దోపిడీకి తెరలేపాడు. రాత్రి వేళల్లో యంత్రాల సహాయంతో వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను లారీలకు ఎత్తి, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు.నిలదిస్తున్న ప్రజలు,?అధికారుల అండదండలు లేనిదే ఇంత పెద్ద ఎత్తున గట్టును నరికేసి దారి తీయడం సాధ్యమా.? అన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కొంతమంది అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఈ గజదొంగలకు బలాన్నిస్తోంది. అందుకే ఇక అధికారుల కోసం వేచి చూడకుండా "ప్రజలే పోలీస్ – ప్రజలే రెవిన్యూ" అన్న నినాదంతో సారపాక యువత నడుం బిగించింది. అర్ధరాత్రి వేళల్లో ప్రాణాలకు తెగించి ఇసుక దొంగల అరాచకాలను వీడియోలు, ఫోటోల రూపంలో బంధించి ఉన్నతాధికారులకు పంపిస్తున్నారు.కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం అంటున్నా స్థానికులు. ?ఇసుక మాఫియాను అదుపు చేయకపోతే ఊరు నాశనమైపోతుందని గ్రహించిన ప్రజల్లో చైతన్యం కట్టలు తెంచుకుంటోంది. అక్రమాలకు సహకరిస్తున్న అధికారుల భాగోతాన్ని బట్టబయలు చేస్తామని, త్వరలోనే భారీ ఎత్తున తరలివెళ్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్?ను ముట్టడిస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గోదావరి గట్టును పునర్నిర్మించి, ఇసుక గజదొంగలను కఠినంగా శిక్షించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని స్థానికులు అంటున్నారు.

# చింతపల్లికి చేరిన సైబీరియా పైలట్లు



### -చెట్లపై వాలకుండా కొంగలను అడ్డుకుంటున్న కోతులు

**టి మీడియా , జనవరి 23 , ఖమ్మం రూరల్** : ప్రతి ఏడాది కొన్ని వేల కిలోమీటర్ల నుంచి వచ్చే సైబీరియా కొంగలు (పైలెట్? కొంగలు) ఈ ఏడాది కూడా చింతపల్లి గ్రామానికి చేరుకున్నాయి. చింతపల్లి గ్రామానికి వందల ఏళ్ల నుంచి ప్రతి ఏడాది డిసెంబరు నెల చివరిలో వచ్చి ఆరు నెలలపాటు విడిది చేసి వాటి సంతతిని వృద్ధి చేసుకుని జూన నెలలో వెళ్లిపోతాయి. అయితే ఈ సైబీరియా కొంగలు గత ఏడాది చింతపల్లికి రాకుండా ముఖం చాటేశాయి. ప్రతీ ఏడాది డిసెంబరు చివరిలో కొన్ని పైలెట్? కొంగలు వచ్చి ఇక్కడ పరిస్థితులు పరిశీలించి తిరిగి వెళ్లిపోయి.. జనవరిలో పెద్దమొత్తంలో వస్తాయి.. అయితే ఈసారి డిసెంబరులో పైలెట్? కొంగలు రాకపోవడంతో ఈ ఏడాది కూడా కొంగలు రావని గ్రామస్థులు భావించారు. కానీ కొంత ఆలస్యంగా జనవరి చివరిలో గ్రామానికి పైలెట్? కొంగలు చేరుకోవడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..

**కొంగలను అడ్డుకుంటున్న కోతులు**

చింతపల్లి గ్రామానికి చేరుకున్న కొంగలను చెట్టపై వాలకుండా కోతులు అడ్డుకుంటున్నాయి.. చింతపల్లికి చేరుకున్న కొంగలను చింతచెట్లపై ఉన్న కోతులు కొంగలను వాలకుండా అడ్డుకున్నాయి. దీంతో అవి చెట్లపై వాలకుండా ఆకాశంలోనే ఎగురుకుంటూ ప్రదక్షిణలు చేశాయి. సాయంత్రం సమయంలో చెట్లపై వాలాయి.



కోతులను బయటకు వెళ్లగొట్టి కొంగలను రక్షించాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

మిగతా 4లో



# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

## విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ

**టీ మీడియా,జనవరి23, ఎండపల్లి:**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలోవిద్యార్థులు, ఉపాధ్యాయులు,ఓటరు ప్రతిజ్ఞ'చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన మండల తహసీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైనఆయుధమని,భారతదేశభవిష్యత్తుఓటరుచేతిలోనే ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.గ్రామ సర్పంచ్ మారం సునీత మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని,నైతికవిలువలతోకూడినఓటింగ్ విధానం ద్వారానేబలమైనప్రజాస్వామ్యం సాధ్యమవుతుందని తెలిపారు.అనంతరం మండల విద్యాధికారిఎంఈఓసముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో మార్పుకోసంరాయబారులుగాపనిచేయాలని,తమఇళ్లలో.గ్రామంలో ఓటు ప్రాముఖ్యతను వివరించాలని కోరారు.ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలవిద్యార్థులకువ్యాసరచన,డ్రాయింగ్ పోటీలునిర్వహించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులుఅందజేశారు.ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు,పాల్గొన్నారు.





## మందుల కొరత.. -కార్మికుల అవస్థలు

**టీ మీడియా జనవరి 23,భూర్గంపహాడ్ :**మండలం సారపాక లో ఉన్నటువంటి ఈఎస? డిస్పెన్సరీ లో ఐటీసీ మరియు పంచాయతి కార్మికులు సరియైన మందులు లేక అందుబాటులో డాక్టర్ లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇక్కడ కు వచ్చే కార్మికులు బిపి, షుగర్, నొప్పులకు సంబంధించి వస్తారు కానీ ఇక్కడ ఆ మెడిసిన్ మా దగ్గర లేదు, తెప్పిస్తాము కానీ ఎప్పుడూ వస్తాయో మాకు తెలియదు అన్న సమాదానము సిబ్బంది చెబుతున్నారు అని, లేదంటే ఒక టాబ్లెట్ ను సగం చేసి వేసుకొండి అని అంటున్నారు, మా జీతాల నుండి మాత్రం ప్రతి నెల డబ్బులు కట్ అవుతున్నాయి, కానీ మాకు సరియైన వైద్యం అందడం లేదు అని కార్మికులు మండి పడుతున్నారు. సంబంధిత అధికారులు మా సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## సిపిఐ ఎన్నికల ప్రచారం షురూ

**- 30 డివిజన్లో ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించిన**

**సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**టి మీడియా జనవరి 23 ఖమ్మం రూరల్:** త్వరలో జరగనున్న ఎదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ క్రాస్ రోడ్డు లోని 31 డివిజన్లో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆధ్వర్యంలో తొలి ఎన్నికల ప్రచారం శుక్రవారం షురూ అయింది. తొలుత డిబిఆర్ సర్కిల్ నుంచి జండా ఊపి పాదయాత్రగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణుల నినాదాలతో ఎర్రజెండాల రెపరెపలతో అట్టహాసంగా ప్రజల ఆధార అభిమానాలతో ఇంటింటికి విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెడ కంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, 28, 29, 30 డివిజన్లో సిపిఐ కార్యదర్శిలు, యువజన సంఘం సభ్యులు, సిపిఐ మున్సిపాలిటీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధి చేతలలో చూపించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**టీ మీడియా జనవరి23 : భద్రాచలంటౌన్:** రామాలయం అభివృద్ధి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించటాన్ని స్వాగతిస్తున్నామని అదే సమయంలో ఐదు గ్రామపంచాయతీల సంగతేమిటని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు పంచాయతీలను తెలంగాణలో కలిపేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ఏపీ లోని కూటమి ప్రభుత్వంతో ముఖ్యమంత్రి చర్చించాలని అన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని, బాసర నుండి భద్రాచలం రామాలయం వరకు గోదావరి సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటన, కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిధులు కేటాయించి వెంటనే పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన లో భద్రాచలం తీవ్రంగా నష్టం పోయిందని, పట్టణానికి ఆనుకుని ఉన్న 5 గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపడం ద్వారా భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధితోపాటు భద్రాచలం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని గోదావరి కరకట్టను ఎత్తుపెంచి ఇరువైపులా పొడిగించేందుకు నిధులు కేటాయించాలని అన్నారు. ఇంకా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పాల్గొని మాట్లాడారు.



ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్,డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, యు జ్యోతి, అజయ్ కుమార్, జీవనజ్యోతి, డి కనక శ్రీ, ఎస్ ఉపేంద్ర, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



## ఎక్స్ లెంట్ లో వసంతపంచమి వేడుకలు



**-అక్షరాభ్యాసం చేయించిన ప్రిన్సిపాల్ లెనిన్**

**టీ మీడియా, జనవరి 23,అశ్వాపురం:**జ్ఞానం వాక్కు విద్య మొదలైన శక్తులే సరస్వతి మాత అని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం అశ్వాపురం లోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్చారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుంచి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు..కార్యక్రమా అనంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## టీ మీడియా క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

## భద్రాద్రి రామాలయం ఈఓ



**టీ మీడియా, జనవరి23. భద్రాచలం.:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి అలయ ఆవరణలో టీ మీడియా నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ని భద్రాద్రి రామాలయం కార్యనిర్వాహక అధికారి కె దామోదర్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ రావు మాట్లాడుతూ టీ మీడియా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ఎప్పటికప్పుడు వార్తలను అందిస్తూ ప్రభుత్వం మరియు రామాలయంలో జరిగే ప్రతి కార్యక్రమం భక్తులు మరియు ప్రజలకు చేరవేయడంలో అగ్రభాగాన ఉండాలని మరింత ప్రజాదరణ పొందాలని రామాలయం కార్యనిర్వాహక అధికారి కె దామోదర్ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు టీ మీడియా రిపోర్టర్ కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**టి మీడియా, జనవరి 23,ఖమ్మం రూరల్:** ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లోని 29వ డివిజన్లో స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రూ 1,76 వేల విలువ గల సీఎంఆరఫ్ చెక్కులను శుక్రవారం బాధితులకు అందజేశారు. వీటిని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గారి సహకారంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు ద్వారా మంజూరయ్యాయి. ఆరుగురు లబ్ధిదారులకు గాను మేళ్లచెరువు రవి రూ . 25000, గన్నవరపు లక్ష్మి రూ. 30000, బుద్ధి శేఖర్ రూ .18,500 ,బుద్ధి సరస్వతి రూ. 33,500 , కండే సంధ్యారాణి రూ. 29,000, గువ్వల కృష్ణ రూ. 40000 వేలు సీఎంఆరఫ్ నుంచి లభించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ మున్సిపాలిటీ నాయకుడు దండి రంగారావు గారు సిపిఐ 28,29,30 డివిజన్లో కార్యదర్శిలు వెంపటి రాము, బియ్యాల రాజు, లగిశెట్టి రమేష్, ఆయా డివిజన్లో యువజన సంఘం కార్యదర్శి-అధ్యక్షులు మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత మేడారం లక్ష్యం

**-జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్**

**టీ మీడియా, జనవరి23, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా అరణ్యామే ఆలయంగా ప్రకృతే దేవతలు అనే భావనకు ప్రతీకగా నిలిచే మేడారం మహా జాతరలో ఈసారి ప్లాస్టిక్ నివారణపై జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ ప్రత్యేక దృష్టి సారించారు. వనదేవతల సన్నిధిలో ప్రకృతిని కలుషితం చేయరాదన్న సంకల్పంతో 'ప్లాస్టిక్ రహిత మేడారం' లక్ష్యంగా పోలీస్ అధికారులు స్వచ్ఛందగా తమ శాఖా సమన్వయంతో చర్యలు చేపట్టారు.ప్లాస్టిక్ కవర్లతో కూడిన బఫ్ ప్లేట్లు, గ్లాసులు, బాటిళ్ల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు.వాటి స్థానంలో ప్రకృతి వరప్రసాదితమైన ఆకులతో తయారుచేసిన విస్తారాకుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ క్రమంలో మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ లో శ్రీ వినాయక గ్రామైఖ్య సంఘం ములుగు మండలం,జగ్గన్న పేట మహిళల ఆధ్వర్యంలో ఆకులతో తయారుచేసిన విస్తారాకులను పరిశీలించారు.అందరి సహకారంతోనే ప్లాస్టిక్ రహిత మేడారం లక్ష్యం సాధ్యమని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ , ఆదివాసి నవనిర్మాణం సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొర్స నరసింహమూర్తి , వార్త జిల్లా బ్యూరో గంగాధర్ రెడ్డి, జిల్లా క్రైమ్ బ్యూరో వాసం నాగరాజు,జిల్లా సమాఖ్య మేనేజర్ కిషన్ రావు పాల్గొన్నారు.



## ఐటిఐ ,హాస్పిటల్ పనులను ప్రారంభించాలి

**-సిపిఎం వినతి**

**టీ మీడియా, జనవరి 23 ,తిరుమలాయపాలెం** :తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గత సంవత్సర కాలంగా మంజూరైన ఐటిఐ కళాశాల మాత శిశు కేంద్రం హాస్పిటల్ పబ్లిక్ టాయిలెట్ మంజూర అయ్యి సంవత్సరకాలం కావస్తున్న ఇంతవరకు ఈ యొక్క పనులను ప్రారంభించకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రద్దుఆ యొక్క పనులను ప్రారంభించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవోను మెమోరాండం సమర్పించారు.అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ నీకు పోరాటాల ఫలితంగా ఐటిఐ కళాశాల మాతా శిశు కేంద్రం హాస్పిటల్ పబ్లిక్ టాయిలెట్ మంజూరైన ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం దారుణమని తిరుమలాయపాలెం మండల కేంద్రం అభివృద్ధి విషయంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని ఎన్నోసార్లు అధికారులకు మంత్రులకి విజ్ఞప్తి చేసిన పనులు ప్రారంభం కావటం లేదని ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ యొక్క పనుల్లో ప్రారంభించి మండల అభివృద్ధికి సహకరించాలని ఆయన అన్నారు లేనియెడల ప్రజలందరిని సమీకరించి ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్ము నాగేశ్వరరావు వీరమనేష్, బుచ్చి రాములు దాసరి మహేందర్ దొండేటి నిర్మలరావు జాల ఉమేష్ లక్ష్మీనారాయణ రాయండ్ల సుందర్ మండల సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కోయగుంపులో సమ్మక్క సారక్కల జాతర

**దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**

**టీ మీడియా,జనవరి23, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం ఎర్రబోడు కోయగుంపులో సమ్మక్క సారక్క జాతర మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. శుక్రవారం జాతరను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ సందర్శించి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆయనకు పూజారులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. పూజానంతరం పూజారులతో కలసి మాజీ ఎమ్మెల్యే కోయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆ వనదేవతలకు ప్రత్యేక పూజలు చేశానన్నారు. జాతర శనివారంతో ముగియనుంది. శనివారం వనదేవతల నిష్క్రమణతో జాతర ముగుస్తుందని నిర్వహణ కమిటీ సభ్యులు రిటైర్డ్ డీఎస్?పీ కుర్సం పొట్టెయ్య తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎర్రబోడు, మాణిక్యారం సర్పంచ్?లు ఈసాల అలివేలుమంగ, భూక్యా పద్మ, మాజీ సోసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్?లు భూక్యా సైదా, కుర్సం సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు అడపా పుల్లారావు, అజ్మీర వీరన్న, భూక్యా వాచ్యా, కాటేపల్లి నవీన్, భూక్యా చాందీ, ఈదర కోటేశ్వరరావు, వాంకుడోత్ విజయ్, ఈదర చలపతి, భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర వేళ ఎత్తు బంగారం

**సమ్మక్క--సారక్కల నామస్మరణతో**

**గ్రామాలన్నీ భక్తిమయం**

**సింగరేణిలో భక్తుల హడావుడి**

**కళకళలాడుతున్న దుకాణాలు**





**టీ మీడియా,జనవరి23, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మేడారం సమ్మక్క--సారక్క వనదేవతల జాతరను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలు వెల్లివిరుస్తున్నాయి. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహాజాతర సందర్భంగా గ్రామాలన్నీ భక్తి వాతావరణంతో కళకళలాడుతున్నాయి.జాతర సందర్భంగా అమ్మవారికి మొక్కుబడులు చెల్లించేందుకు భక్తులు సంప్రదాయబద్ధంగా ఎత్తు బంగారం (బెల్లం) తులాభారం నిర్వహిస్తూ భక్తిపారవశ్యాన్ని చాటుతున్నారు. తెల్లవారుజామునే ఇళ్ల ముందు ప్రాంగణాలను శుభ్రపరచి, ముంగిట అందమైన ముగ్గులు వేయించి, పసుపు--కుంకుమలతో అమ్మవారిని ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. మొక్కుబడిగా సమర్పించేందుకు బంగారాన్ని(బెల్లం) తూకమేసి సిద్ధం చేయడంతో పాటు, సంప్రదాయ పూజా విధానాలను పాటిస్తూ కుటుంబ సభ్యులందరితో కలిసి అమ్మవారిని ప్రార్థిస్తున్నారు. పూజల అనంతరం( బెల్లం) బంగారాన్ని దేవాలయాలకు , అవసరమైన వారికి సమర్పిస్తూ తమ మొక్కు బడులను నెరవేర్చు కుంటున్నారు. సమ్మక్క--సారక్కల అమ్మవార్ల కృపతో తమ కుటుంబాలపై ఉన్న కష్టాలు తొలగిపోవాలని, ఆరోగ్యం, శాంతి, శుభసమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ జాతర వాతావరణంలో పాల్గొంటూ భక్తి ఉత్సాహాన్ని చాటుతున్నారు. మేడారం జాతర ప్రభావంతో గ్రామాలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ప్రతి వీధిలో భక్తిగీతాలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సమ్మక్క--సారక్కల జాతర సందర్భంగా జరుగుతున్న ఈ ఎత్తు బంగారం తులాభారాలు గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, తరతరాలుగా కొనసాగుతున్న విశ్వాసాన్ని మరోసారి చాటుతున్నాయి.



## ఉద్యమాలకు దిశానిర్ధేశం చేయనున్న మహాసభలు

**టీ మీడియా, జనవరి 23, సింగరేణి (కారేపల్లి):** ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్?లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు పురష్కరించుకోని కారేపల్లిలో ఐద్వా జాతీయ మహాసభలో వాల్ పోస్టర్?ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు స్వేఛ్చా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్ధిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనె 25న హైదరాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.



## గుట్టకిందగుంపును ఆదర్శంగా

## తీర్చిదిద్దుతా - సర్పంచ్ రాఘవులు

**టీ మీడియా,జనవరి23, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం గుట్టకిందగుంపు గ్రామపంచాయతీని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ ఉండం రాఘవులు అన్నారు. సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా గుట్టకిందిగుంపులో సమ్మక్క సారలమ్మ దిమ్మెల వద్ద ఏర్పాట్లను సర్పంచ్ పరిశీలించారు. ఈసంథర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రహదారులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్?నాయక్ అండతో మట్టి రోడ్లను సిసి రోడ్లుగా మార్చి గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానన్నారు. గ్రామంలో ఎలాంటి భేషాజాలు లేకుండా ఐక్యంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందిస్తానని తెలిపారు.



## అక్షర అభ్యాస కార్యక్రమం

**టీ మీడియా, జనవరి 23, భూర్గంపహాడ్ :** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈరోజు సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా మూడు సంవత్సరముల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మొదటగా గణపతి పూజ, సరస్వతి హోమం, సరస్వతీ పూజ కార్యక్రమం ను ఎంతో భక్తి శ్రద్ధలతో పురోహితులు ఓరుగంటి సురేష్ కుమార్ గారు చేయడం జరిగింది. పిల్లలందరికీ అక్షరాభ్యాస కార్యక్రమం ను వచ్చిన అతిథుల చే చేపించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఆచార్య రెడ్డి నాగ మల్లీశ్వరి గారు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపి బాసర అమ్మవారి ఆలయం నుండి వచ్చిన కుంకుమ మరియు అమ్మవారి ఫోటో ను పిల్లల తల్లిదండ్రులకు, అతిథులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ గారు గీతా జ్యోతి గారు, విశిష్ట అతిథులు వై. వెంకటేశ్వర్లు గారు, సాని కొమ్ము శంకర్ రెడ్డి గారు, కామేశ్వరరావు గారు, సుబ్రహ్మణ్యం గారు, పాఠశాల అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ గారు, కార్యదర్శి పొదిల. పుల్లయ్య గారు, కోశాధికారి పొదిల. హిమవంతు గారు, లక్ష్మీ సునీత గారు, సారపాక మహిళా సేవా సమితి వారు, ఎం ఆర్ సి సిబ్బంది కిషన్ గారు, మోహన్ గారు, రామకృష్ణ గారు, నాగమణి గారు, పాఠశాల ప్రధానాచార్య రెడ్డి నాగమల్లేశ్వరి, ఆచార్య బృందం, విద్యార్థి, విద్యార్థులు, హితేషకులు, పూర్వ విద్యార్థులు, పోషకులు, పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జయంతి

**టీ మీడియా ,జనవరి 23, తిరుమలయపాలెం** :తిరుమలాయపాలెం మండల కేంద్రంలో తెలంగాణ జేఏసీ మండల నాయకుల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ నాయకులు ముందర ఇజ్రాయిల్ హాజరై నేతాజీవిగ్రహాన్నికునివాళులర్పించరు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ నాయకులు బి రంగా, గుగ్గిళ్ళ అశోక్, గుగ్గిల అంబేద్కర్, గంట కృష్ణ,టేకుముట్ల బాబు, కోండ్రు మహేష్,నేతగాని వీరస్వామి, కుర్ణ వెళ్లి మోహన్ రావు, పాల్గొని విజయవంతం చేసినారు.





# సరస్వతి శిశుమందిర్‌లో అక్షరాభ్యాసం

- పాల్గొన్నపాకాల దుర్గాప్రసాద్

**టీ మీడియా,జనవరి23,భద్రాచలం:** కూనవరం రోడ్డులోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం చిన్న పిల్లలతో అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. విద్యాదేవత సరస్వతి ఆశీస్సులతో పిల్లలు విద్యాభ్యాసంలో ప్రగతి సాధించాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాకాల దుర్గాప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయురాలు గీత, కమల రాజశేఖర్, ఎం ఇ ఓ తోటమళ్ళ రమాదేవి. రాజశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

**టీ మీడియా, జనవరి 23 , భద్రాచలం:** పట్టణం ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా లో మీల్స్ ఆన్ వీల్స్?నే కార్యక్రమం ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయమే... కానీ ఇంత మంచి కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలే కానీ ఏదో పెట్టాము, వెళ్ళిపోయాము అనే విధంగా చేయడం సమంజసం కాదు అని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగుల యొక్క సహాయకుల కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమం ను గౌరవించవలసిన బాధ్యత ఆసుపత్రి వర్గాలపై ఉన్నది. ఆసుపత్రిలో ని ఒక ఖాళీ ప్రదేశంలో కానీ ఒక చిన్న రూమ్ కేటాయించినట్లయితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. ఇలా గేటు పక్కన రోడ్డు మీద పెట్టడం వలన వచ్చి పోయే రోగులకు, అంబులెన్సులకు ఇతర వాహనలకు ఇబ్బందికరంగా మారింది, ఈ కార్యక్రమం ఫోటో ఎగ్జిబిషన్ లాగా తయారయిందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఈ టిఫిన్ కార్యక్రమం రోగుల సహాయకులకా ఆసుపత్రిలో పనిచేసే వారికా అనేది ఒకసారి ఆలోచించాలి. ఎంతోమంది దాతలు విరాళాలుగా ఇచ్చే ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉన్నది అని స్థానికులు ఈ విషయమై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ గారి తో మాట్లాడటం జరిగింది, ఆసుపత్రి ప్రాంగణంలో ఒక ప్రత్యేకమైన స్థలం కేటాయిస్తాము అని ఆయన తెలపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో సాగాలి

**కారేపల్లి కళాశాల ప్రిన్సిపాల్**

**ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం**

**టీ మీడియా,జనవరి23, సింగరేణి (కారేపల్లి):** విద్యార్థులు ఉన్నత లక్ష్యంగా ముందుకు సాగాలని కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి అన్నారు. శుక్రవారం కళాశాల వార్షికోత్సవంను ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కళాశాలలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థలదాత నేదునూరి నరేష్, భవన నిర్మాణానికి విరాళ దాత కుమ్మరి కుంట్ల నాగేశ్వరరావు, సింగరేణి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భీమవరపు శ్రీనివాసరావు, కారేపల్లి హైస్కూల్ హెచఎం శ్యామ్, లలిత, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయ తదితరులు పాల్గొన్నారు.




# మైనార్టీ గురుకుల పవేశాల ప్రచార పోస్టర్ విడుదల

**టీ మీడియా, జనవరి23, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి ఎస్ ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో 2026-27విద్యా సంవత్సర ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్?ను శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనార్టీ సంక్షేమ కోఆర్డినేటర్ అరుణకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఖాళీగా ఉన్న సీట్లు అన్నింటిని అర్హతను బట్టి భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దారా సావిత్రి, ముస్లిం పెద్దలు ఎండి.బాబు, ఎండీ.యాకూబ్ అలీ, తాజుద్దీన్, మతీన్, షఫీ, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల పంపిణీ సెంటర్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

**టీ మీడియా, జనవరి23, కల్లూరు**

త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామగ్రి పంపిణీకి సంబంధించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. రూమ్ తోపాటు రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు గురించి అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడుతూ వచ్చిన అధికారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఓటర్లు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ శుక్రవారం తన కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ చంద్రశేఖర్, మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## చింతపల్లికి చేరిన సైబీరియా పైలట్లు

**1990 సంవత్సరం నుండి**

1990 సంవత్సరం నుండి ఎక్కడో రష్యా లోని సైబీరియా అనే ప్రాంతం నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరిగా భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి అనే ఒక మారుమూల ప్రాంతానికి వలస రావటం జరుగుతుంది అట్టి వలస ప్రతి సంవత్సరం కొనసాగిస్తుండగా అక్కడి గ్రామ ప్రజలు వీటి రాకతో ఎంతో సంతోషంగా ఉండేవారు .ప్రతి సంవత్సరం వీటి రాకను ఒక పండుగ జరుపుకునేవారు వీటి రాకను వీక్షించడం కోసం వేరువేరు ప్రాంతాల్లోని ప్రజలు మరియు వేరువేరు దేశాల్లోని ప్రజలు ఆ గ్రామానికి వచ్చేవాళ్లు. కోతుల ఎక్కువగా ఆ కొంగల యొక్క గుడులనీ చెదరగొట్టటం వలన గత ఐదు సంవత్సరాలుగా వీటి రాకని మానుకోవడం జరిగింది అప్పటినుంచి గ్రామ ప్రజల్లో ఒక ఆందోళన అయితే మొదలైంది కానీ ఈ సంవత్సరం 2026లో మళ్లీ తిరిగి ఆ దేశం నుంచి ఈ ప్రాంతానికి రావటం ఒక సంతోష్ కారమైన వాతావరణంగా ఆ గ్రామ ప్రజలు భావిస్తున్నారు. కానీ మళ్లి తిరిగి పోకుంట రాష్ట్ర ప్రభుత్వం వాటి యొక్క రక్షణ కొరకు గట్టి చర్యలు తీసుకోవాలని చెట్లను నరకకుండా మరియు కోతుల దాడిని నుండి వాటిని రక్షించాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# రంజాన్ మాసంకు ఏర్పాట్లు

కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మసీదు ఆవరణల్లో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి పరిశుభ్రతను కాపాడాలని పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే త్రాగునీటి సరఫరా నాణ్యతను మెరుగుపర్చేందుకు బావులు, నీటి ట్యాంకులను శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ వినియోగించాలని సూచించారు.రంజాన్ మాసంలో ప్రార్థన సమయాలను దృష్టిలో ఉంచుకొని రెండు పూటలా త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి మసీదు పరిధిలోని లైన్?మన్ ఫోన్ నంబర్లను మసీదు పెద్దలకు అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.ప్రార్థనా మందిరాల వద్ద అత్యవసర పరిస్థితుల కోసం అంబులెన్సులు అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేపట్టాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రార్థనా మందిరాల వద్ద శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని పోలీస్ శాఖ అధికారులకు సూచించారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలు తదితర నిత్యావసర వస్తువులు సరిపడా అందుబాటులో ఉండేలా డైరీ అభివృద్ధి శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో ఉన్న అన్ని మసీదులు, వాటి మత పెద్దల పూర్తి వివరాలను సంబంధిత శాఖలు సమర్పించాలని కోరారు.రంజాన్ మాసం సందర్భంగా ప్రజలు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయడంలో ఇబ్బందులు కలగకుండా దుకాణాలు ఎక్కువ సమయం తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులకు సూచించారు.ప్రశాంతమైన వాతావరణంలో, సామరస్యంతో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, కార్మిక శాఖ అధికారి షర్ఫుద్దీన్, పోలీస్ శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు,జిల్లా అదనపు వైద్య అధికారి, కొత్తగూడెం పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.